## 316 వ అధ్యాయం

# ٣١٦ - بَابُ نَدْبِ مَنْ حَلَفَ عَلَى يَمِينٍ، فَرَأَى غَيْرَهَا خيراً مِنهَا أَنْ يَفْعَلَ ذٰلِكَ الْمَحْلُوفَ عَلَيْهِ، ثُمَّ يُكَفِّرَ عنْ يَمِينِهِ

# ఒక విషయం గురించి ప్రమాణం చేసిన తర్వాత అంతకంటే మెరుగైన విషయం ముందుకు వచ్చినప్పుడు ప్రమాణ పరిహారం చెల్లించి మెరుగైన విషయాన్ని అవలంబించాలి

١٧١٧ - عَنْ عَبْدِ الرَّحْمٰنِ بْنِ سَمُرَةَ رَضِـي اللهُ عَنْـهُ قَـالَ: قَـالَ لِـي رَسُولُ اللهِ ﷺ: «وَإذا حلفتَ عَلَى يَمِينٍ، فَرَأَيْتَ غَيْرَهَا خيراً مِنهَا، فَائتِ الَّذي هُوَ خَيْرٌ، وَكَفِّرْ عَنْ يَمِينِكَ» متفقٌ عليه.

1717. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ సమురా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాకు ఈ విధంగా ఉపదేశించారు: "నువ్వు ఒక పని గురించి ప్రమాణం చేసిన తర్వాత ఆ ప్రమాణం పూర్తి చేయకుండా ఉండటమే ఉత్తమమని భావించి నట్లయితే నీకు ఉత్తమంగా తోచిన పనే చెయ్యి. ప్రమాణ భంగానికి పరిహారం చెల్లించు."

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)

١٧١٨ - وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَنْ حلَفَ عَلَى يَمِينٍ، فَرَأَى غَيْرَها خَيراً مِنهَا، فَلْيُكَفِّرْ عَنْ يَمِينِـهِ، وَلْيَفْعَلِ الَّـذِي هُوَ خَيْـرٌ» رواهُ مسلم.

1718. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒకతను ఒక పని గురించి ప్రమాణం చేసిన తర్వాత మరొక పని అంతకంటే మెరుగైనదని భావిస్తే, అతను ప్రమాణభంగానికి పరిహారం చెల్లించి మెరుగైన పనే చేయాలి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)

1719. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవం సాక్షి! దైవం తలిస్తే నేను ఒక విషయం గురించి ప్రమాణం చేసిన తర్వాత అంతకంటే ఉత్తమమైన విషయం మరొకటి ఉందని తెలుసుకుంటే నేను తప్పకుండా ప్రమాణభంగానికి పరిహారం చెల్లించి ఆ ఉత్తమమైన విషయమే అవలంబిస్తాను.

(బుఖారీ-ముస్లిం)

١٧١٩ - وَعَنْ أَبِي مُوسى رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنِّي وَاللهِ! إِنْ شَاءَ اللهُ لَا أَحْلِفُ عَلَى يَمِينٍ، ثُمَّ أَرَى خَيْراً مِنْهَا إِلَّا كَفَّرْتُ عَنْ يَمِينِي، وَأَتَيْتُ الَّذِي هُوَ خَيْرٌ» متفقٌ عليه.

1720. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరైనా తమ ఇంటివారి వ్యవహారంలో (వారి బాగోగుల్ని పట్టించుకోనని) చేసిన ప్రమాణం పట్ల మొండివైఖరి అవలంబించటం దేవుని దృష్టిలో ఆ ప్రమాణాన్ని భంగపరచి దేవుడు నిర్ణయించిన పాప పరిహారం చెల్లించటం కంటే ఘోరమైన పాపం. (బుఖారీ-ముస్లిం)

١٧٢٠ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَأَنْ يَلَجَّ أَحَدُكُمْ فِي يَمِينِهِ فِي أَهْلِهِ آثَمُ لَهُ عِنْدَ اللهِ تَعَالَى مِنْ أَنْ يُعْطِيَ كَفَّارَتَهُ الَّتِي فَرَضَ اللهُ عَلَيْهِ» متفقٌ عليه. قولُهُ: «يَلَجَّ» بِفَتْحِ اللَّامِ، وَتَشْدِيدِ الجيمِ: أَيْ يَتَمَادَى فِيهَا، وَلَا يُكَفِّرُ، وقولُهُ: «آثَمُ» هو بالثاءِ المثلثة، أَيْ: أَكْثَرُ إِثْماً.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ఐమాన్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

1) ఒక వ్యక్తి తన ఇంటివారి బాగోగుల్ని పట్టించుకోనని ప్రమాణం చేశాడనుకుందాం. నిజానికి వారి బాగోగుల్ని పట్టించుకోవటంలోనే అతని శ్రేయం ఉంది. అలాంటప్పుడు అతను ప్రమాణం భంగం చేయకుండా మంకు పట్టు పట్టటం ఎక్కువ పాపం అవుతుంది. దానికంటే తక్కువ పాపం ఏమిటంటే- ప్రమాణం భంగం చేసి దానికి పరిహారం చెల్లించి ఆ తర్వాత యథాప్రకారం ఇంటివారి బాగోగులు పట్టించుకోవటం మొదలుపెట్టాలి. పైన పేర్కొనబడిన హదీసులన్నిటి సారాంశం ఏమిటంటే ప్రమాణం చేసిన తర్వాత తాము ఏ

పని చేయము అని ప్రమాణం చేసుకున్నారో ఆ పని చేయటంలో శ్రేయం ఉందని స్పష్టమైనప్పుడు ప్రమాణం భంగంచేసి ఆ పని మొదలెట్టాలి. ఏ విషయం గురించి ప్రమాణం చేయబడుతుందో దాన్ని బట్టి ప్రమాణభంగం వివిధ రకాలుగా ఉంటుంది. ఉదా: ఒక వ్యక్తి తాను నమాజ్ చేయనని, ఉపవాసం పాటించనని ప్రమాణం చేసుకున్నాడనుకోండి. అలాంటి ప్రమాణాన్ని భంగపరచటం వాజిబ్ (తప్పనిసరి) అవుతుంది. ఏదైనా అభిలషణీయమైన పని చేయనని ప్రమాణం చేసుకుంటే అలాంటి ప్రమాణాన్ని భంగపరచటం అభిలషణీయమవుతుంది. అదే విధంగా ఏదైనా ధర్మసమ్మతమైన పని చేయనని ప్రమాణం చేసుకుంటే అలాంటి ప్రమాణాన్ని భంగం చేయటం కూడా ధర్మసమ్మతమవుతుంది.

2) ప్రమాణ భంగానికి పాల్పడిన పక్షంలో పరిహారం చెల్లించటం విధి. పరిహారం ఏమిటంటే పది మందికి మధ్యరకపు అన్నం తినిపించటం లేక వారికి దుస్తులు తొడిగించటం, లేక ఒక బానిసను విడుదల చేయించటం. దీని స్తోమత లేనివారు మూడురోజులు ఉపవాసం పాటించాలి. ముందు పరిహారం చెల్లించాలా లేక ప్రమాణం చేసిన పని చేయాలా? అన్న విషయంలో పండితుల మధ్య భేదాభిప్రాయముంది. అత్యధిక మంది పండితులు మొదటి అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. హదీసు వాక్యాలు కూడా ఈ విషయాన్నే సమర్థిస్తున్నాయి.

3) చేయనని ప్రమాణం చేసుకున్న పని చేయటమే మేలని స్పష్టమయిన తర్వాత కూడా మొండితనంతో ప్రమాణం భంగం చేయకుండా ఉండటం దేవుని దృష్టిలో పెద్దపాపం.

4) ఇలాంటి సందర్భాల్లో మొండితనంతో వ్యవహరించకుండా ఉత్తమమైన పని ఎన్నుకోవటం దైవప్రవక్త (సల్లం) విధానం.